# సజీవ ప్రపంచం

## జంతువుల వర్గీకరణ

1. జంతువులను దేని ఆధారంగా అకశేరుకాలు, సకశేరుకాలు అని వర్గీకరించారు?
జ. పృష్ఠ వంశం

2. పృష్ఠ వంశం కలిగిన జీవులను ఏమంటారు?
జ. సకశేరుకాలు

3. పృష్ఠ వంశం లేని జంతువులను ఏమంటారు?
జ. అకశేరుకాలు

4. సకశేరుకాల్లో మృదులాస్థితో చేసిన కడ్డీ వంటి నిర్మాణం?
జ. పృష్ఠ వంశం

5. ఉన్నత సకశేరుకాల్లో పృష్ఠ వంశం దేనిగా మారుతుంది?
జ. వెన్నెముక

6. శరీర నిర్మాణంలోని తేడాల ఆధారంగా అకశేరుకాలను ఎన్ని వర్గాలుగా విభజించారు?
జ. తొమ్మిది. 1) ప్రోటోజోవా 2) పొరిఫెరా 3) సీలెంటరేటా 4) ప్లాటిహెల్మింథిస్ 5) నిమాటి హెల్మింథిస్ 6) అనెలిడా 7) ఆర్థ్రోపొడ 8) మొలస్కా 9) ఇకైనోడర్మేటా

7. శరీరం ఒకే కణం చేత నిర్మించిన జీవులను ఏమంటారు?
జ. ఏకకణ జీవులు

8. ఏకకణ జీవులైన అకశేరుకాలు ?
జ. ప్రోటోజోవా వర్గ జీవులు

9. సూక్ష్మదర్శినితో మాత్రమే చూడగలిగిన జీవులు ఏ వర్గానికి చెందుతాయి?
జ. ప్రోటోజోవా

10. ప్రోటోజోవా వర్గ జీవులకు ఉదాహరణ?

జ. అమీబా, పారామీషియం

11. ద్విస్తరిత, సరళ బహుకణ జీవులు కలిగిన జంతు వర్గం?

జ. ఫోరిఫెరా

12. శరీరంపై అనేక సూక్ష్మ రంధ్రాలు కలిగి, ఓ ఆధారాన్ని అంటిపెట్టుకొని ఉండే జీవులు ఉన్న వర్గం?

జ. పొరిఫెర

13. పొరిఫెర వర్గ జీవులకు ఉదాహరణ?

జ. స్పాంజీలు

14. ద్విస్తరిత, బహుకణ జీవులు కలిగిన జంతు వర్గం?

జ. సీలెంటరేటా

15. నోటి చుట్టూ టెంటకిల్స్ అనే వేళ్ల లాంటి నిర్మాణాలు కలిగిన జంతువు?

జ. హైడ్రా

16. త్రిస్తరిత బహుకణ జీవులు కలిగిన జంతు వర్గం?

జ. ప్లాటి హెల్మింథిస్

17. రిబ్బన్ లాగా బల్లపరుపు శరీర నిర్మాణం కలిగి ఉండే, పరాన్న జీవనం గడిపే జీవులు ఏవర్గానికి చెందుతాయి?

జ. ప్లాటి హెల్మింథిస్

18. ప్లాటి హెల్మింథిస్‌కు ఉదాహరణ?

జ. బద్దెపురుగు (Tape worm)

19. శరీరం పొడవుగా, స్థూపాకారంగా ఉండే, చివరి భాగాలు మొనదేలిన శరీర భాగం కలిగిన జంతు వర్గం ?

జ. నిమాటి హెల్మింథిస్

20. నిమాటి హెల్మింథిస్ వర్గ జీవులకు ఉదాహరణ?

జ. ఏలిక పాము (ఆస్కారిస్ లుంబ్రికాయిడిస్)

21. వలయాకార ఖండితాలు కలిగిన జంతు వర్గం?

జ. అనెలిడా

22. జలగ, వానపాము ఏ వర్గానికి చెందుతాయి?

జ. అనెలిడా

23. కీళ్లతో కూడిన కాళ్లు కలిగిన జంతు వర్గం?

జ. ఆర్థ్రోపొడ

24. జంతుజాలంలో అధిక జీవులు ఏ వర్గానికి చెందుతాయి?

జ. ఆర్థ్రోపొడ

25. బాహ్య అస్థిపంజర నిర్మాణం కలిగిన జంతు వర్గం?

జ. ఆర్థ్రోపొడ

26. ఆర్థ్రోపొడ వర్గ జీవులకు ఉదాహరణ?

జ. సీతాకోకచిలుక, ఈగ, బొద్దింక, తేలు, దోమలు

27. మెత్తటి శరీరాన్ని కప్పుతూ పెంకు వంటి నిర్మాణం కలిగిన జంతు వర్గం?

జ. మొలస్కా

28. మొలస్కా వర్గ జంతువులకు ఉదాహరణ?

జ. నత్తగుల్ల, ఆల్చిప్ప

29. శరీరంపై ముళ్ల వంటి నిర్మాణం కలిగిన జంతువులు?

జ. ఇఖైనోడర్మేటా

SAKSHI

30. ఇకైనోడర్మేటా వర్గ జంతువులకు ఉదాహరణ?

జ. సముద్ర అర్చిన్, సముద్ర నక్షత్రం, సముద్ర గుర్రం

31. వెన్నెముక కలిగిన జంతువుల్ని ఎన్ని తరగతులుగా విభజించారు, అవి ఏవి?

జ. ఐదు 1) చేపలు 2) ఉభయజీవులు 3) సరీసృపాలు 4) పక్షులు 5) క్షీరదాలు

32. రెండు గదుల గుండె ఉన్న జంతువులు?

జ. చేపలు

33. మెత్తటి ఎముకతో చేసిన అస్థిపంజరాన్ని కలిగి ఉన్న చేపలు?

జ. మృదులాస్థి చేపలు. ఉదా: సొరచేప

34. గట్టి ఎముకతో చేసిన అస్థిపంజరాన్ని కలిగి ఉన్న చేపలు?

జ. అస్థి చేపలు ఉదా: కొర్రమట్ట

35. నేల, నీటిపైన జీవించే జంతువులు?

జ. ఉభయచరాలు

36. రెండు జతల చలనాంగాలు, మూడు గదుల గుండె కలిగిన జంతువులు?

జ. ఉభయచరాలు

37. ఉభయచరాలకు ఉదాహరణ?

జ. కప్ప, సాలమాండర్

38. రెండు జతల చలనాంగాలు, మూడు గదుల గుండె, ఒకే మాదిరి దంతాలు కలిగి గుడ్లు పెట్టే జంతు వర్గం?

జ. సరీసృపాలు

39. సరీసృపాలకు ఉదాహరణ?

జ. బల్లి, మొసలి, పాము, తాబేలు

40. పక్షుల్లో ఎగరడానికి వీలుగా రూపాంతరం చెందిన అవయవాలు?

జ. ముందరి కాళ్లు

41. పక్షుల లక్షణాలు ?

నోటిలో దంతాలుండవు. నోరు ముక్కు రూపంలో ఉంటుంది.

ఎముకలు గాలితో నిండి ఉంటాయి. నాలుగు గదుల గుండెను కల్గి ఉంటాయి.

42. క్షీరదాల లక్షణాలు ?

చర్మం రోమాలతో కప్పి ఉంటుంది. క్షీర గ్రంథులు ఉంటాయి.

నాలుగు రకాల దంతాలుంటాయి. విభాజక పటలం, వెలుపలి చెవి ఉంటుంది.

పిల్లలను కని పాలిస్తాయి.

43. రొమ్ము భాగం, ఉదర భాగాలను వేరు చేస్తున్న నిర్మాణం ?

జ. విభాజక పటలం

44. వెలుపలి చెవిని కలిగి, పిల్లలను కని పాలిచ్చే జంతువులు ?

జ. క్షీరదాలు

45. పరిసరాలకనుగుణంగా శరీర ఉష్ణోగ్రతను మార్చుకొనే జంతువులు?

జ. శీతల రక్త జంతువులు

46. పరిసరాలకనుగుణంగా శరీర ఉష్ణోగ్రత మారకుండా స్థిరంగా ఉండే జంతువులు?

జ. ఉష్ణరక్త జంతువులు

47. శీతల రక్త జంతువులు ?

జ. 1) చేపలు 2) ఉభయచరాలు 3) సరీసృపాలు

48. ఉష్ణరక్త జంతువులు ఏవి?

జ. 1) పక్షులు 2) క్షీరదాలు

49. కొన్ని జీవులు వృక్ష, జంతు జాతులకు చెందిన విభిన్న లక్షణాలు కలిగి ఉండటం వల్ల జీవరాశుల వర్గీకరణను పునఃపరిశీలించి జీవులను ఎన్ని రాజ్యాలుగా విభజించారు?

జ. ఐదు రాజ్యాలు. 1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ఫంజి 4) ప్లాంటి 5) అనిమేలియా

50. అతి పురాతనమైన ఏకకణ జీవులు ఉన్న రాజ్యం ?

జ. మొనిరా

51. కేంద్రక పూర్వ జీవులు కలిగిన జంతు రాజ్యం?

జ. మొనిరా

52. దృఢమైన కణ కవచం కలిగిన పురాతన ఏకకణ జీవులు?

జ. మొనిరా

53. మొనిరా రాజ్యానికి చెందిన జీవులకు ఉదాహరణ?

జ. బాక్టీరియా, నీలి ఆకుపచ్చ శైవలాలు

54. అతి ప్రాథమిక జీవులు ఏ రాజ్యానికి చెందుతాయి?

జ. మొనిరా

55. స్పష్టమైన కణ నిర్మాణం, హరిత రేణువులు కలిగి కంటికి కన్పించని ఏకకణ జీవులు ?

జ. ప్రొటిస్టా రాజ్యం

56. క్లోరోఫైటా, ప్రోటోజోవా వర్గాలు ఏ రాజ్యానికి చెందుతాయి?

జ. ప్రొటిస్టా

57. ప్రొటిస్టాలోని ఏ జీవులు కిరణజన్య సంయోగక్రియ జరుపుతాయి?

జ. క్లోరోఫైట్లు

58. క్లోరోఫైట్ జీవులు కిరణజన్య సంయోగక్రియ జరపడానికి కారణం?

జ. క్లోరోప్లాస్ట్‌లు

SAKSHI

59. ప్రొటిస్టాలోని ఏ వర్గం జీవుల్లో హరితరేణువులు ఉన్నాయి?

జ. క్లోరోఫైట్స్

60. డయాటంలు ఏ వర్గానికి చెందుతాయి?

జ. క్లోరోఫైటా

61. 'సముద్రంలో తేలియాడే పచ్చికబయళ్లు' అని వేటినంటారు?

జ. డయాటంలు

62. ప్రొటిస్టా రాజ్యానికి చెందిన ఏ వర్గ జీవులు మలేరియా వ్యాధిని కలుగజేస్తాయి?

జ. ప్రోటోజోవా

63. మలేరియాను కల్గించే ప్రోటోజోవన్ ?

జ. ఎంటమీబా హిస్టాలిటికా

64. అమీబియాసిస్‌ను కల్గించే ఏకకణ ప్రోటోజోవన్ ?

జ. ఎంటమీబా హిస్టాలిటికా

65. పారమీషియంలో రక్షణకై ఉపయోగపడే ప్రత్యేక కణాలు?

జ. దంశ కణాలు

66. ప్రాథమిక దశలో ఉన్న బహుకణ జీవులు ఏ రాజ్యానికి చెందుతాయి?

జ. ఫంజి

67. కుళ్లుతున్న జంతు, వృక్ష కళేబరాలపై ఆధారపడి ఉండే జీవులు ఏ రాజ్యానికి చెందుతాయి?

జ. ఫంజి

68. 'భూమిని శుభ్రపరిచే తోటీలు' అని వేటినంటారు?

జ. ఫంజి

69. ఫంజిలు వేటి ద్వారా ప్రత్యుత్పత్తి జరుపుతాయి?
జ. సిద్ధ బీజాలు

70. 'ప్లాంటి' రాజ్యానికి మరో పేరు?
జ. మెటాఫైటా

71. ప్లాంటె రాజ్యాన్ని ఎన్ని వర్గాలుగా విభజించారు?
జ. రెండు 1) బ్రయోఫైటా 2) ట్రాకియోఫైటా

72. మాస్‌లు, లివర్‌వర్ట్స్ ఏ వర్గానికి చెందుతాయి?
జ. బ్రయోఫైటా

73. ట్రాకియోఫైటాకు చెందిన వృక్షాలు?
జ. టెరిడోఫైటా, వివృత బీజాలు, ఆవృత బీజ మొక్కలు

74. ట్రాకియోఫైటాకు చెందిన అతి ప్రాథమిక మొక్కలు?
జ. ఫెర్న్‌లు

75. ఫెర్న్‌లు, సైకాస్‌లు ఏ వర్గానికి చెందుతాయి?
జ. వివృత బీజాలు (Gymnosperms)

76. జంతు రాజ్యానికి మరో పేరు ?
జ. మెటాజోవా

77. బహుకణయుత జంతువులు ఏ రాజ్యానికి చెందుతాయి?
జ. అనిమేలియా

78. అనిమేలియా రాజ్యాన్ని ఎని వర్గాలుగా విభజించారు?
జ. పది

79. కీటకాలు ఏ వర్గానికి చెందుతాయి?

జ. ఆర్థ్రోపొడ

80. ఎకైనోడర్మేటా జీవులకు ఉదాహరణ?

జ. సముద్ర నక్షత్రం

81. బద్దెపురుగు శాస్త్రీయ నామం?

జ. టీనియా సోలియం

82. వానపాము శాస్త్రీయ నామం?

జ. మెగా స్కోలెక్స్

83. జెర్రి, తేలు ఏ వర్గానికి చెందుతాయి?

జ. ఆర్థ్రోపొడ

84. రొయ్య ఏ వర్గానికి చెందిన జీవి?

జ. ఆర్థ్రోపొడ

85. మూన్‌జెల్లి ఏ వర్గానికి చెందిన జీవి?

జ. టినోఫోరా

86. తడి గోడపై మెత్తటి తివాచీ పరచినట్లు కనబడే మొక్కలు ఏ తరగతికి చెందుతాయి?

జ. బ్రయోఫైటా

87. మొక్కల ప్రాముఖ్యత కలిగిన వైద్య విధానం?

జ. ఆయుర్వేదం